క్లుప్తంగా

జెడ్పీ కార్యాలయంలో ఆర్‌వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు

జగిత్యాలజోన్: జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం బీఎస్ రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, విద్యాసాగర్ రావు, జెడ్పీటీసీలు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, జాదవ్ అశ్విని, మనోహర్ రెడ్డి, పద్మ, రామ్మోహన్ రావు, నాగం భూమయ్య, జెడ్పీ కో–ఆప్షన్ షేక్ అంజద్, ఎంపీపీలు రాజమణి, సాయిరెడ్డి,, జెడ్పీ సీఈవో రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై విద్యార్థులకు అవగాహన



కరపత్రం ఆవిష్కరిస్తున్న టీచర్లు, విద్యార్థులు

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లి జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఓటు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు ఓటర్ అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈవీఎంపై ఓటు వేసే విధానం, కౌంటింగ్ ఎలా చేస్తారనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. 18 ఏళ్లు నిండినవారందరికీ ఓటుహక్కు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మొలిగె లక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ రామగిరి సత్తయ్య, హెచ్‌ఎం మోటూరి రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నిర్మూలనపై శిక్షణ



అవగాహన కల్పిస్తున్న మెడికల్ ఆఫీసర్

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్‌లో కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠువ్యాధి గ్రస్తుల గుర్తింపుపై వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 16 నుంచి 31 లోపు ఇంటింటికీ సర్వే నిర్వహించి అనుమానితుల వివరాలు సేకరించాలని కోరారు.కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రమీల, హెచ్‌ఈవో శ్రీనివాస్, సూపర్‌వైజర్లు శ్రీధర్, రత్న, మాణిక్యం పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ శ్రీహరి కుటుంబ సభ్యులు

మెట్‌పల్లి రూరల్: తమ సొంత గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మినరల్ వాటర్ అందించాలని ఓ ఎన్ఆర్ఐ ఉచితంగా వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు. మండలంలోని రామలచ్చక్కపేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ శ్రీహరి–సింధూరి దంపతులు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.40 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేయించి, మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు.విద్యార్థులకు స్టీల్‌ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, ఉపసర్పంచ్ రాజగంగారాం, హెచ్‌ఎం గంగాధర్,ఎస్‌ఎంసీ చైర్మన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల విరాళం

కథలాపూర్: మండలంలోని సిరికొండ జెడ్పీ హైస్కూల్‌లో వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు స్థానిక ఉపసర్పంచ్ కొడిపెల్లి రవీందర్‌రెడ్డి మంగళవారం రూ.25 వేలు విరాళం అందించారు. మరోవైపు తాండ్ర్యాల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామవాసి అడ్వకేట్ పానుగంటి సాగర్ రూ. 5 వేలు విరాళం అందించారు. దాతల సహకారం మరవలేనిదని ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగిత్యాల జిల్లా కేంద్రం, రూరల్, అర్బన్ మండలాలు, కోరుట్ల,ధర్మపురి నియోజకవర్గ కేంద్రాలు, మెట్‌పల్లి, రాయికల్ పట్టణాలు, అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సహకార కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, అన్ని పార్టీల కార్యాలయాలు, యువజన కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను తలచుకుని నివాళి అర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్



బొమ్మెనలో పొలం వద్ద జెండా ఎగరేసిన రైతు రాజేందర్‌రెడ్డి



మెట్‌పల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్



ధర్మపురిలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్



ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో..



మల్యాలలో అధికారులు, ప్రజాప్రతినిధుల జెండా వందనం



మల్లాపూర్ పీఎస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై



జగిత్యాల అర్బన్ మండలంలో ..



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకుల జెండావందనం



కోరుట్లలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య



ఎస్పీ కార్యాలయంలో పోలీసుల జెండావందనం



పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



నాచుపల్లి జేఎన్‌టీయూలో జెండావిష్కరణ



బుగ్గారంలో జెండావందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు



మెట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



బీర్‌పూర్ సొసైటీ కార్యాలయంలో..



కథలాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జెండావందనం



వెల్గటూర్ ఏఎంసీ కార్యాలయంలో జెండావిష్కరణ



గొల్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ...



రాయికల్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించాలి

మల్లాపూర్: బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కెనరా బ్యాంక్ మేనేజర్ అంగోత్ అశోక్ అన్నారు. కెనరా విద్యాజ్యోతి పథకం పురస్కరించుకుని మంగళవారం మొగిలిపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రిజర్వు బ్యాంక్ ఆదేశాలకు అనుగుణంగా కెనరా బ్యాంక్‌తో పాటు అన్నిప్రధాన బ్యాంక్‌లు పనిచేస్తాయని తెలిపారు. బ్యాంక్ లావాదేవీలు, విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కెనరా విద్యాజ్యోతి పథకం కింద ఆరుగురు విద్యార్థులకు రూ.22,550ల స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల నాగరాజు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు తోట లింగన్న, గంగాధర్, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు మధుసూధన్, నరేశ్, ఉపాధ్యాయులు,వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు అందిస్తున్న బ్యాంక్ మేనేజర్

కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లో వైద్యశిబిరం కరపత్రాలను రీజనల్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. మల్లాపూర్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ ఆవరణలో ఈ నెల 17న రేకుర్తి కంటి ఆస్పత్రి సహకారంతో వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి శస్త్ర చికిత్సలు చేయించుకునేవారు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఎంపీటీసీ ఏనుగు రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు క్యాతం సురేష్‌రెడ్డి, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, మార్గం రాజేశ్వర్, ఆకుతోట రాజేష్, బైరి రవికుమార్ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు



వృద్ధురాలి పాడె మోస్తున్న సర్పంచ్ గంగారెడ్డి

కథలాపూర్: మండలంలోని పోసానిపేటలో కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్న అనాథ వృద్ధురాలు మస్తానమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతిచెందగా, సర్పంచ్ మిట్టపెల్లి గంగారెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు వృద్ధురాలికి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారమని చెప్పి 10 ఏళ్లుగా గ్రామంలోనే కూలీ పనులు చేస్తూ ఒంటరిగా జీవిస్తోందని సర్పంచ్ గంగారెడ్డి తెలిపారు.

దుబ్బరాజన్న రాజగోపురం ఎత్తు పెంచాలని వినతి

సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయ రాజగోపురం ఎత్తు పెంచాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను ప్రజాప్రతినిధులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాజగోపురం ఎత్తు పెంచాలని, దాతలు స్వచ్ఛందంగా నిధులు అందించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న, విండో చైర్మన్ గుర్నాథం మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తోట లక్ష్మి, తోడేటి శేఖర్‌గౌడ్, అర్చకులు కైలాసం, కిరణ్ ఉన్నారు.

రిటైర్డ్ ఆర్మీ జవాన్లకు సన్మానం

కోరుట్ల: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్టీసీ డిపోలో మంగళవారం రిటైర్డ్ ఆర్మీ జవాన్లను డీఎం లక్ష్మీ ప్రసూన శాలువాలతో సత్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితుల ఔదార్యం



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

మల్యాల: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు చిన్ననాటి మిత్రులు తమవంతు సాయంగా రూ.40 వేలు కుటుంబ సభ్యులకు అందజేసి, తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన పత్రి గోపి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు, భార్య ఉండగా, గోపితో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు ముందుకు వచ్చారు. గోపి కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.40 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో గంగమల్లు, ప్రభాకర్, లక్ష్మణ్, మల్లారెడ్డి, గంగాచారి, మహేశ్, సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ అంజి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న వైద్యులు

జగిత్యాల: మండలంలోని మానాల గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ ఇటీవల దుబాయ్‌లో గుండెపోటుతో మరణించగా, బాధిత కుటుంబానికి జగిత్యాలకు చెందిన భారతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యుడు శ్రీనివాస్ రూ.10 వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజేందర్, విజయ్‌శ్యామ్, హరీశ్, వాణి, పర్శరాం, శాంతి పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి ఆర్థికసాయం

మల్లాపూర్: వైద్య విద్య అభ్యసించడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేద విద్యార్థినికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్‌రెడ్డి చేయూతనిస్తున్నారు. గ్రామానికి చెందిన అచ్చ రమేశ్–లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె ప్రనూష గతేడాది నీట్‌లో ర్యాంక్ సాధించి నిజామాబాద్ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సీటును సాధించి, వైద్య విద్యనభ్యసిస్తోంది. రమేష్‌ది పేద కుటుంబం కావడంతో ప్రనూష చదువుకు ఇబ్బంది పడుతుండగా, ఎంబీబీఎస్ పూర్తి చేసేవరకు ప్రతీ ఏడాది రూ.30 వేలు అందిస్తానని గంగాధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గతేడాది రూ.30 వేలు అందించగా, మంగళవారం రూ.30 వేలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మెట్‌పల్లి యువమోర్చా మండల అధ్యక్షుడు పీసు రాజేందర్‌రెడ్డి, నాయకులు అంజిరాజ్ , సీమల ప్రశాంత్, రాజేందర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, రాము పాల్గొన్నారు.

సుతారి రాజేందర్‌కు అవార్డు

మల్లాపూర్: మండలంలోని పాతదాంరాజుపల్లికి చెందిన డా.,సుతారి రాజేందర్ జయహో భారత్ అవార్డుకి ఎంపికయ్యారు. శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఇండియన్ ఇండిపెండెన్స్, ఇంటర్నేషల్ యూత్ డే వేడుకల్లో జయహో భారత్ పేరిట జాతీయ అవార్డులను అందజేస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల విభాగంలో సుతారి రాజేందర్‌ని అవార్డుకి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

సీఎం,మంత్రి,ఎంపీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాముపల్లి,రాపల్లి గ్రామాలలో బీటీ రోడ్లకు రూ.2 కోట్ల నిధులు మంజూరు కావడంతో సీఎం కేసీఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేశ్ నేత చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకర్, జెడ్పీటీసీ జలేందర్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, ప్యాక్స్ చైర్మన్ రాజనుమన్‌రావు. సర్పంచ్ నేరెల్ల గంగారెడ్డి, నల్లశ్యాం, బాబు,గంగాధర్ పాల్గొన్నారు.

యోగా పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చాటారు. జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో సుశాంత్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్, హర్షిత్ సెకండ్ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్, మనిశ్వర్ మూడో స్థానంలో చిలిచి బ్రాంచ్ మెడల్ సాధించారు.విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

కంప్యూటర్ పరిజ్ఞానం కీలకం

కోరుట్ల: విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవసరమని మాస్టర్ మైండ్స్ కంప్యూటర్ సంస్థ నిర్వాహకుడు శివరాత్రి శివప్రసాద్ అన్నారు. మాస్టర్ మైండ్స్ కంప్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఏ కోర్సు చేసినా కంప్యూటర్ పరిజ్ఞానంతో మంచి ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. సంస్థ ఇన్‌చార్జీ రక్షిత, పాత్రికేయులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని మినీస్టేడియంలో మంగళవారం రాజస్థాన్‌కు చెందిన పలువురు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్‌లో నిజామాబాద్, బోధన్, ఆర్మూర్,ఆదిలాబాద్, నిర్మల్,మెట్‌పల్లి కి చెందిన ఆరు టీంలు పాల్గొన్నాయి. విన్నర్‌గా నిలిచిన మెట్‌పల్లి టీంకు ట్రోఫీ,రూ.11 వేల నగదు, రన్నర్‌గా నిలిచిన నిర్మల్ టీంకు ట్రోఫీతో పాటు రూ.5100 నగదును రాజస్థాన్‌కు చెందిన పెద్దలు అందజేశారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మహేశ్

కోరుట్ల: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మేడిపెల్లి మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం నియమించారు. అధ్యక్షుడిగా పిల్లి మహేశ్, ఉపాధ్యక్షుడిగా ద్యావణపెల్లి రాజేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాయంచు భీమయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్ గౌడ్ నియామక పత్రాలు అందజేశారు.

లలితామాత ఆలయంలో చండీహోమం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో మంగళవారం వేద పండితులు తిగుళ్ల విష్ణుశర్మ ఆధ్వర్యంలో చండీహోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, సర్వతోభద్రమండలం రచన, మహాకలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, కుమారి పూజ, సుహాసిని పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు తమ మొక్కులు చెల్లించుకున్నారు.



హోమంలో పాల్గొన్న వేద పండితులు, భక్తులు